క్లుప్తంగా

కాపుల సంక్షేమానికి సీఎం జగన్ కృషి



కొండా మల్లికార్జునను సత్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి

తనకల్లు: కాపులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అండగా ఉన్నారని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. కాపునాడు నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎన్నికైన అగ్రీ బోర్డు చైర్మన్ కొండా మల్లికార్జున ఆదివారం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాపుల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. వారి కోసం ప్రత్యేకంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కూడా వైఎస్ జగనన్నకే చెందుతుందని వివరించారు. అనంతరం కాపునాడు నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎంపికైన కొండా మల్లికార్జునను సన్మానించారు. కార్యక్రమంలో శారద స్కూల్ కరస్పాండెంట్ సనత్‌కుమార్, బాలాజీ, నరేష్, రమేష్, శ్రీనాథ్, వీరా, రమేష్‌నాయక్, సూరి పాల్గొన్నారు.

ధర్మవరం వాసులకు పురస్కారాల ప్రదానం



రిజ్వాన్‌బాషాకు అవార్డు అందిస్తున్న రచయితల సంఘం నాయకులు

ధర్మవరం అర్బన్: హిందూపురంలోని పట్టుగూళ్ల మార్కెట్‌లో ఆదివారం సత్యసాయి జిల్లా రచయితల సంఘం, ముస్లిం నగర జాతీయ అధ్యక్షుడు ఉమర్ ఫరూఖ్‌ఖాన్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ, రచనలకు కృషి చేసిన పలువురు ధర్మవరం వాసులకు పురస్కారాలు అందించారు. ధర్మవరం పట్టణానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు బత్తలపల్లి జయసింహ, రచయిత వేణుగోపాల్, సత్యనిర్ధారణ్‌కు సంఘం అధ్యక్షుడు జాబిలి చాంద్‌బాషా, కార్యదర్శి శివన్న ఆధ్వర్యంలో అవార్డులు అందజేశారు. అనంతరం వారిని సన్మానించారు. పట్టణంలోని విశ్వభారతి స్కూల్ నిర్వాహకుడు రిజ్వాన్‌బాషాకు పర్యావరణ మిత్ర స్ఫూర్తి పురస్కారాన్ని అందించారు.

మణిపూర్‌లో శాంతి నెలకొల్పాలి



పట్టణంలో శాంతి ర్యాలీ చేస్తున్న క్రైస్తవులు

ధర్మవరం అర్బన్: ధర్మవరం యునైటెడ్ పాస్టర్స్ వెల్ఫేర్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని చర్చిల పాస్టర్లు, సంఘం నాయకులు, క్రైస్తవులు శాంతి ర్యాలీ చేపట్టారు. మణిపూర్ రాష్ట్రంలో జరిగిన దాడులు, స్త్రీల మీద జరిగిన అత్యాచారాలను ఖండిస్తున్నామని నినాదాలు చేశారు. పట్టణంలోని గాంధీనగర్ సర్కిల్, పీఆర్‌టీ సర్కిల్, కళాజ్యోతి, కాలేజీ సర్కిల్, బస్టాండ్ వరకూ ర్యాలీ చేశారు. అనంతరం కాలేజీ సర్కిల్‌లో ప్రార్థనలు చేశారు. ప్రభుత్వాలు చొరవ తీసుకుని శాంతి నెలకొల్పాలన్నారు. కార్యక్రమంలో ధర్మవరం యునైటెడ్ పాస్టర్స్ వెల్ఫేర్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు పాస్టర్ షేక్ మోసెస్, కార్యదర్శి పాస్టర్ సుధాకర్‌రెడ్డి, సహాయ కార్యదర్శి సాలొమోను, కోశాధికారి గేసయ్య, కమిటీ సలహాదారులు సామ్యూల్, సుందర్‌సింగ్, రమేష్, పాల్గొన్నారు.

మహిళ దాడి చేసిందని ఫిర్యాదు

కదిరి అర్బన్: తనపై చవిటితండాకు చెందిన చిప్లిబాయ్ అనే మహిళ దాడి చేసిందని సర్పంచ్ లక్ష్మీబాయి ఆదివారం రూరల్ మండల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. చేతబడి చేయించి ఆమె భర్తను చంపిచానంటూ తరచూ తనపై గొడవకు దిగుతోందని పేర్కొంది.

ధర్మవరం నాట్యాచార్యుడికి ఉత్తమ గురు పురస్కారం



బాబు బాలాజీకి అవార్డు అందిస్తున్న అఖిల భారత బ్రాహ్మణ మహాసంఘం ప్రతినిధులు

ధర్మవరం అర్బన్: పట్టణానికి చెందిన నాట్యాచార్యుడు బాబుబాలాజీకి ఉత్తమ గురు పురస్కారం దక్కింది. ఆదివారం ఏలూరులో అఖిల భారత బ్రాహ్మణ మహా సంఘం ఆధ్వర్యంలో శ్రీ గురు పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. శ్రీలలిత నాట్య కళానికేతన్ నాట్యాచార్యుడు బాబుబాలాజీ నాట్య రంగంలో 30 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్నారు. ఉత్తమ గురు పురస్కారాన్ని నిర్వాహకులు ఇంద్రకంటి ప్రసాద్‌శర్మ, జ్వాలాపురం శ్రీకాంత్‌శర్మ అవార్డు అందించి సత్కరించారు.

జలధికి తరలిన పీర్లు

- భక్తిశ్రద్ధలతో ముగిసిన మొహర్రం

ఎన్‌పీకుంట: హిందూ, ముస్లింల ఐక్యతకు ప్రతీకగా నిలిచే మొహర్రం పండుగను మండల కేంద్రంతో పాటు దిగువతూపల్లిలో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పీర్లకు చక్కెర చదివింపులు చేయించారు. తెల్లవారుజామున ముజావర్లు, మత పెద్దలు అగ్నిగుండం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. పీర్లతో అగ్నిగుండ ప్రవేశం చేశారు. అనంతరం ముస్తాబు చేసిన పీర్లను డప్పు వాయిద్యాలతో వీధుల్లో ఊరేగించారు. సాయంత్రం కర్బలా మైదానానికి పీర్లను తరలించారు. 'అల్విదా.. అల్విదా' అంటూ భక్తి పాటను ఆలపిస్తూ చావిడి వద్దకు తీసుకువచ్చారు.

తాడిమర్రి: మండలంలోని ఆత్మకూరులో ఆదివారం మొహర్రం వేడుకలు నిర్వహించారు. కుళ్లాయిస్వామి, పెద్ద కాశీం, చిన్న కాశీం తదితర పీర్లను వెండి ఆభరణాలతో అలంకరించారు. సాయంత్రం 4 గంటలకు పీర్లను అగ్నిగుండం ప్రవేశం చేయించి ఊరేగించారు. పీర్లకు చక్కెర, బెల్లం చదివింపులు చేయించి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం పీర్లను జలిధికి తీసుకెళ్లారు.

గాండ్లపెంట: మండల పరిధిలోని వేపరాల లో ఆదివారం జలధి వేడుకలు నిర్వహించారు. పెద్ద, చిన్న మౌలాలీ పీర్లను ప్రత్యేకంగా అలంకరించారు. గ్రామస్తులు పీర్లకు చదివింపులు చేయించారు.



తాడిమర్రి: ఆత్మకూరులో పీర్లను ఊరేగిస్తున్న దృశ్యం

భక్తులు పీర్లను తీసుకుని అగ్నిగుండంలో ప్రవేశించారు. యువకులు అలావ్ తొక్కుతూ సందడి చేశారు. సాయంత్రం పీర్లను జలధికి తీసుకెళ్లారు.

ముదిగుబ్బ: మండల పరిధిలోని దొరిగిల్లులో మొహర్రం వేడుకలు ముగిశాయి. వారం రోజుల పాటు పీర్లకు పూజలు చేసిన ముజావర్లు ఆదివారం అగ్నిగుండ ప్రవేశం చేయించారు. యువకులు అలావ్ ఆడుతు ఉల్లాసంగా గడిపారు. సాయంత్రం పీర్లు జలధికి వెళ్లాయి. గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

కనగానపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం ప్రజలు మొహర్రం వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేపకుంట, కుర్లపల్లి, భానుకోట గ్రామాల్లో జరిగిన జలధి కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పీర్లస్వాములను ప్రత్యేకంగా అలంకరించి, అగ్నిగుండ ప్రవేశం చేయించారు. తర్వాతా గ్రామ పురవీధుల్లో ఊరేగిస్తూ పీర్ల స్వాములను జలధి బావికి తరలించారు.



కనగానపల్లి: కుర్లపల్లిలో అగ్నిగుండ ప్రవేశం చేస్తున్న పీర్ల స్వాములు



గాండ్లపెంట మండలం వేపరాలలో..



ముదిగుబ్బ: పీర్లను జలధికి తీసుకెళ్తున్న దృశ్యం



ఎన్‌పీకుంట: పీర్లతో అగ్నిగుండ ప్రవేశం



ఎన్‌పీకుంట: జలధి కార్యక్రమాన్ని తిలకించడానికి వచ్చిన జనం

ఎస్సీ, ఎస్టీ, బీసీ పోరాట వేదికల కమిటీల ఎంపిక



నూతన కమిటీ సభ్యులతో జై భారత్ నాయకులు

ధర్మవరం అర్బన్: పట్టణంలోని పోతలయ్యస్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం జై భారత్ సామాజిక విప్లవ రణభేరి కార్యక్రమాన్ని జై భారత్ జాతీయ ఉపాధ్యక్షుడు యోధ వంశీ, ఎస్సీ పోరాట వేదిక నాయకులు గురుగోవింద్ కుళ్లాయప్ప, జవహర్ కుళ్లాయప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం శ్రీ సత్యసాయి జిల్లా ఎస్సీ, ఎస్టీ, బీసీ పోరాట వేదికల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్సీ పోరాట వేదిక అధ్యక్షుడిగా రామంజినేయులు, ప్రధాన కార్యదర్శిగా సి.శ్రీరాములు, ఉపాధ్యక్షురాలిగా వరలక్ష్మి, కార్యదర్శిగా ధనుంజయ, బీసీ పోరాట వేదిక అధ్యక్షుడిగా రఘు, ప్రధాన కార్యదర్శిగా అయ్యప్ప, ఉపాధ్యక్షుడిగా శివప్రసాద్, కార్యదర్శులుగా బాలకృష్ణ, సాంబ, ఎస్టీ పోరాట వేదిక అధ్యక్షుడిగా వీరనారాయణ, ప్రధాన కార్యదర్శిగా శశివరుణ్, ఉపాధ్యక్షురాలిగా హర్షిత, కార్యదర్శిగా రామంజినమ్మను ఎన్నుకున్నారు.

పాలు, బ్రెడ్లు పంపిణీ

పుట్టపర్తి టౌన్: భూమన కరుణాకర్ రెడ్డికి టీటీడీ చైర్మన్ పదవి దక్కడంపై వైఎస్సార్‌సీపీ యూత్ నాయకుడు తలమర్ల సంజీవరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో సత్యసాయి సూపర్ ఆసుపత్రి వద్ద రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.

అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

నల్లమాడ: అధైర్య పడొద్దు.. మీకు అండగా నేనుంటా అంటూ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి బాధితులకు భరోసా కల్పించారు. ఆదివారం మండలంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే.. పలు గ్రామాల్లో అనారోగ్యం, ఇతరత్రా కారణాలతో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను, అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించారు. కొత్తపల్లి తండాలో రెండు రోజుల క్రితం అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న శ్రీరాములు నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే రాగానిపల్లిలో అనారోగ్యంతో కొద్ది రోజుల క్రితం మృతి చెందిన చిట్టిబాల నారాయణరెడ్డి, యర్రవంకపల్లిలో మృతి చెందిన సురేష్‌రెడ్డి, రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వంకరకుంటకు చెందిన బెడదూరి గోపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుంటుంబాలకు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.

పరామర్శ..

గోపేపల్లి తండాలో గుండెకు శస్త్ర చికిత్స చేయించుకుని కోలుకొంటున్న చిన్న నాగప్పనాయక్, మోకాళ్లకు శస్త్ర చేయించుకున్న ముక్తాపురం వెంకటరెడ్డి, గొల్లపల్లి కృష్ణారెడ్డి, రెడ్డిపల్లిలో అనారోగ్యంతో బాధపడుతున్న వైఎస్సార్‌సీపీ బీసీ నాయకుడు, డీలర్ నాగప్పను పరామర్శించారు. అలాగే ప్రమాదంలో గాయపడిన మైనార్టీ నాయకుడు సుబహాన్ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతర మృతుల కుటుంబ సభ్యులు, అనారోగ్య పీడితులకు ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కుళ్లాయినాయక్, మండల పరిశీలకులు నాగమల్లారెడ్డి, మాజీ ఎంపీపీ ఎండీ జయరామిరెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పొరకల రమణ, వైస్ ఎంపీపీ కే.సూర్యనారాయణ, మండల వ్యవసాయ సలహా బోర్డు చైర్మన్ రఘునాథరెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు ఏ.గంగిరెడ్డి, సర్పంచులు రజనీకాంత్‌రెడ్డి, ప్రసాద్, కుళ్లాయప్ప, బొజ్జేనాయక్, ముక్తాపురం రమణారెడ్డి, ఉప సర్పంచ్ గంగిరెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ రసూల్ పాల్గొన్నారు.



కొత్తపల్లి తండాలో శ్రీరాములు నాయక్ కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి: బుక్కపట్నం మండల పరిధిలోని పలువురి కుటుంబాలను ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. రెడ్డివారిపల్లిలో నరసింహులు నాయక్, ఎస్సీ కాలనీకి చెందిన కదిరెప్ప కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందించారు. అలాగే మదిరేబయలుకు చెందిన డీలర్ రవీంద్రారెడ్డి భార్య నాగేశ్వరమ్మను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

పుట్టపర్తి అర్బన్: మండలంలోని పలు గ్రామాల్లో సమస్యలతో బాధపడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలను ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. వెంగళమ్మచెరువులో ఇటీవల టీడీపీ నాయకుల చేతిలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న నాయకుడు వీరనారప్ప, వెన్ను నొప్పితో బాధపడుతున్న తలారి ఆంజనేయులు, కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న నాగరాజు కుటుంబాలను పరామర్శించారు. కుటుంబాలకు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. అదేవిధంగా కంబాలపర్తిలో ఇటీవల విద్యుత్ షాక్‌తో మనిగే శ్యామలమ్మ మృతి చెందింది. దీంతో ఆమె భర్త జయప్పను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఏవీ రమణారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ ఈశ్వరరెడ్డి, మండల కన్వీనర్ నరసారెడ్డి, మాజీ కన్వీనర్ గంగాద్రి, హనుమంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ మెమోరియల్ క్రికెట్ టోర్నీ ప్రారంభం

కదిరి అర్బన్: మండల పరిధిలోని కుమ్మరవాండ్లపల్లి మౌజన్ క్వాటర్స్ సమీపంలోని క్రీడా మైదానంలో ఆదివారం వైఎస్సార్ మెమోరియల్ క్రికెట్ టోర్నీని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డా.బత్తల హరిప్రసాద్, సీనియర్ నాయకుడు డా.బత్తల వెంకటరమణ ప్రారంభించారు. తొలుత కదిరి పట్టణంలోని డా.బీఆర్ అంబేడ్కర్, జ్యోతిరావ్‌ఫూలే, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం క్రికెట్ టోర్నీని ప్రారంభించారు. మొత్తం ఆరు మండలాలకు చెందిన క్రికెట్ జట్లు టోర్నీలో పాల్గొంటున్నాయి. కార్యక్రమంలో వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు కేఎస్ బాహుద్దీన్, లీగల్‌సెల్ రాష్ట్ర నాయకులు లోకేశ్వరరెడ్డి, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణికంఠనాయక్, సీనియర్ నాయకులు బత్తల ఆదినారాయణ, బీసీ నాయకులు సంపంగి గోవర్ధన్, ఏసురత్నం, బత్తల రామ్‌ప్రసాద్, అంజి, ఫారూక్ తదితరులు పాల్గొన్నారు.



మ్యాచ్‌ను ప్రారంభిస్తున్న డా.బత్తల వెంకటరమణ

లౌకికవాదం అమలు చేయడం కాంగ్రెస్‌తోనే సాధ్యం

పుట్టపర్తి టౌన్: దేశంలో లౌకిక వాదం అమలు చేయడం కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే నాగరాజ రెడ్డి, ఏఐసీసీ సభ్యుడు కోటా సత్యనారాయణ పేర్కొన్నారు. ఆదివారం పుట్టపర్తిలో వారు విలేకరులతో మాట్లాడారు. రాహుల్ గాంధీ కేసుపై సుప్రీంకోర్టు స్టే విధించడం హర్షణీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం కక్ష కట్టి కేసు పెట్టించిందన్నారు. న్యాయ వ్యవస్థలు ఉండబట్టే ఇంకా న్యాయం జరుగుతోందన్నారు. మణిపూర్‌లో బీజేపీ ప్రభుత్వం అక్కడ జరుగుతున్న మారణహోమాన్ని పట్టించుకోలేదన్నారు. ఈ ఘటనలో 140 మంది మైనార్టీలు చనిపోయారన్నారు. 60 వేల మంది గాయాలపాలయ్యారన్నారు. 2 వేల కుటుంబాలు గ్రామం వదలి వెళ్లి పోయారన్నారు. మహిళను నగ్నంగా ఊరేగించిన సంఘటనపై ప్రధాని మౌనంగా ఉండటం బాధ్యతా రాహిత్యం అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రాష్ట్రాలను సమానంగా చూసిందన్నారు. ఇప్పటికైనా మణిపూర్‌లో శాంతి నెలకొల్పడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో నాయకులు గౌస్‌ఖాన్, వంకరకుంట సుధాకర్, పుట్ల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు 'స్పందన'

బత్తలపల్లి: మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల్లో సోమవారం స్పందన కార్యక్రమం ఉంటుందని తహసీల్దార్ యుగేశ్వరిదేవి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని 11 గ్రామ సచివాలయాల్లో సచివాలయ ఉద్యోగులు ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తారన్నారు. అదే విధంగా మండలస్థాయిలో జరిగే స్పందన కార్యక్రమానికి మండలస్థాయి అధికారులందరూ హాజరు కావాలని సూచించారు.

మిస్సింగ్ కేసు నమోదు

కదిరి అర్బన్: తమ కుమార్తె కనిపించడం లేదని మండల పరిధిలోని కేఎస్‌పాళెం గ్రామానికి చెందిన లక్ష్మీదేవి అనే మహిళ రూరల్ మండల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఆదివారం ఉదయం నుంచి తమ కుమార్తె కనిపించడం లేదని ఆ ఫిర్యాదులో పేర్కొంది. మిస్సింగ్ చేసు నమెదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ సూర్యనారాయణ తెలిపారు.

ఉచిత కంటి పరీక్షలతో పేదలకు చూపు

ధర్మవరం అర్బన్: ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి నిరుపేదలకు కంటిచూపు ప్రసాదిస్తున్నామని యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు వైకే శ్రీనివాసులు, కార్యదర్శి సుంకు సుకుమార్ తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్నూలు శ్రీ చక్ర ఆసుపత్రి వైద్యులు వృద్ధులకు కంటి పరీక్షలు చేశారు. యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరాలు, నేత్రదాన కార్యక్రమాలు, ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం, నిరుపేదలకు సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ శిబిరంలో 60 మంది కంటి పరీక్షలు చేయించుకోగా 40 మంది శస్త్ర చికిత్సలకు ఎంపికయ్యారు. కార్యక్రమంలో యువర్స్ ఫౌండేషన్ కోశాధికారి రాధాకృష్ణ, క్యాంపు చైర్మన్ రమేష్‌బాబు, సభ్యులు డాక్టర్ బీవీ సుబ్బారావు, పోలా ప్రభాకర్, బండ్లపల్లి రంగనాథం, చాంద్‌బాషా, ఓవీ ప్రసాద్, బండి నాగేంద్ర, శీలా నాగేంద్ర, జయరాం పాల్గొన్నారు.

గద్దర్ మృతికి సంతాపం

కదిరి టౌన్: తన గొంతుతో కోట్లాది మందిలో చైతన్యం తీసుకొచ్చిన గద్దర్ మృతి చెందడం బాధాకరమని శ్రీసత్యసాయి జిల్లా సీపీఐ కార్యదర్శి వేమయ్యయాదవ్ అన్నారు. ఆదివారం ఆయన ఓ ప్రకటనలో సంతాపం తెలిపారు. గద్దర్ పిలుపు ప్రజా ఉద్యమం వైపు నడిపించిందన్నారు. నిత్యజీవితంలో ఆయన నిరాడంబర జీవితం గడిపారన్నారు. విప్లవ రచయితల సంఘం, జన నాట్య మండలి ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేశారని కొనియాడారు. కోట్లాది మందిలో చైతన్యం రగిలించిన గద్దర్ సాహిత్యాన్ని మరువలేమన్నారు.

ప్రశాంతి నిలయం: సమాజంలోని అణగారిన వర్గాల సమస్యలపై అలుపెరగిన పోరాటం చేసిన ప్రజా గాయకుడు గద్దర్ అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. ఆదివారం వారు ఓ ప్రకటనలో సంతాపం తెలిపారు. ప్రజాసేవ కోసం పరితపించిన ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు మాతంగి తిప్పన్న, ఎస్టీడీ నరసింహులు, ఫొటో సాయి, నరసింహులు, రామయ్య, వెంకట రాముడు, రంగప్ప, నరసింహమూర్తి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

రజక మహాసభ విజయవంతం చేయాలి

పుట్టపర్తి అర్బన్: పట్టణంలోని సాయి ఆరామంలో ఈనెల 13వ తేదీన నిర్వహించనున్న జిల్లా రజక మహాసభను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాపనపల్లి శివప్ప పేర్కొన్నారు. ఆదివారం మహాసభకు సంబంధించిన పోస్టర్లను కొత్తచెరువు మండల కేంద్రంలోని శివాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 50 సంవత్సరాలు పైబడి వయస్సున్న రజకులకు పింఛన్ మంజూరు చేయాలని కోరారు. రజకులు ఎదుర్కొంటున్న సమస్యలు, రజకులను ఎస్సీ జాబితాలో చేర్చే విషయంపై చర్చించడం జరుగుతుందన్నారు. ధోబీఘాట్‌ల పరిరక్షణ తదితర డిమాండ్ల సాధనకు జిల్లా మహాసభలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ శ్రీనివాసులు, కో–కన్వీనర్ నాగరాజు, నాయకులు నారాయణప్ప, నాగేంద్ర, గోపాల్, శ్రీనివాసులు, వెంకటాద్రి, ఆంజనేయులు, నరేష్‌కుమార్, రామాంజి, అనిల్‌కుమార్, శారద, శివమ్మ, అలివేలమ్మ, పద్మావతి, లక్ష్మి, వెంకటలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న రజక సంఘం నాయకులు

10న ఓబుళంపల్లిలో వైద్య శిబిరం

చెన్నేకొత్తపల్లి: పుట్టపర్తి సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 10 న ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ సభ్యులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక పాఠశాల ఆవరణలో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న వైద్య శిబిరంలో అన్నిరకాల వ్యాధులకు ఉచితంగా వైద్య సేవలు, మందులు అందిస్తున్నట్లు తెలిపారు.

వర్షం కురవాలని బోనాల ఊరేగింపు

తలుపుల: వర్షం కురవాలని కోరుతూ మండల కేంద్రానికి సమీపంలోని ఏటి గంగమ్మకు ఆదివారం బలిజపేట, ఎగువపేట తదితర గ్రామాల వాసులు బోనాలు ఊరేగించారు. తొలుత ఆయా గ్రామాల మహిళలు ఇళ్ల నుంచి బోనాల గంపలతో ఆలయానికి తరలివెళ్లారు. అనంతరం గుడి చుట్టూ మూడు సార్లు ప్రదక్షిణలు చేశారు. ఏటి గంగమ్మ ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు.

యూటీఎఫ్ జిల్లా కార్యదర్శిగా శివ

పుట్టపర్తి: యూటీఎఫ్ జిల్లా కార్యదర్శిగా పుట్టపర్తికి చెందిన శివ కందుకూరిని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఆదివారం పెనుకొండలో యూటీఎఫ్ జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తానని శివ తెలిపారు.

సర్వసభ్య సమావేశం రేపు

తలుపుల: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఈనెల 8వ తేదీన ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కిరణ్‌మోహన్ రావు, ఏఓ రామానాయక్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ఆయా శాఖల అధికారులు, సంబంధిత సమాచారంతో హాజరు కావాలని కోరారు.

కార్మికుల బకాయిలు చెల్లించండి

రామగిరి: భారత్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్ (బీజీఎంఎల్)లో పని చేసిన కార్మికుల బకాయిల చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని రామగిరి బంగారు గని కార్మికులు ఆదివారం డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో వారు మాట్లాడారు. బంగారు గనిలో పని చేసే కార్మికులకు ఎస్‌టీబీపీ (స్పెషల్ టర్మినల్ బెనిఫిట్ స్కీమ్) బకాయిలను చెల్లించాలని ఆదేశాలు జారీ చేయగా, 2012 నుంచి ఇప్పటి వరకు 60శాతం మాత్రమే చెల్లించి, మిగిలిన 40 శాతం ఇవ్వలేదన్నారు. కార్యక్రమంలో రామగిరి బంగారు గనుల కార్మిక సంఘం నాయకులు ఫాట్‌జాన్, నారాయణ, ఎంఎస్ శాస్త్రి, నాగరాజు, ఆంజనేయులు, పోలన్న, పెద్దన్న, గోపీనాయక్ ముత్యాలప్ప తదితరులు పాల్గొన్నారు.

వైద్య చికిత్సకు ఆర్థికసాయం

తనకల్లు: మండల పరిధిలోని మబ్బువారిపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త రమణారెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న పార్టీ సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసుల రెడ్డి ఆదివారం వైద్య చికిత్సకు రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. అలాగే అదే గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఎస్సీ కాలనీకి చెందిన వెంకటమ్మకు ఆర్థికసాయం చేశారు. ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన కామేష్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అశోక్‌రెడ్డి, జనార్దన్ రెడ్డి, లక్ష్మీపతి, రెడ్డిపీరా, జి.జనార్దన్ రెడ్డి, దస్తగిరి, దాదెప్ప, నర్సిరెడ్డి, నీలకంఠారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, అమరనాథ్‌రెడ్డి, రామాంజులు, రవి పాల్గొన్నారు.

శివాలయం నిర్మాణానికి భూమి పూజ

నల్లమాడ: మండలంలోని రాగానిపల్లిలో శివాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి గ్రామస్తులతో కలసి ఆదివారం భూమిపూజ చేశారు. రూ.లక్ష అంచనా వ్యయంతో శివాలయం నిర్మిస్తుండటంపై సంతోషం వ్యక్తం చేశారు. ఆలయ నిర్వాహకులు జనార్దన్ రెడ్డి, నాయకులు భాస్కర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, సి.ఆదినారాయణరెడ్డి పాల్గొన్నారు.

పాము కాటుతో మహిళకు అస్వస్థత



బత్తలపల్లి: ఇంట్లో నిద్రిస్తున్న మహిళను ఆదివారం పాము కాటు వేయడంతో తీవ్ర అస్వస్థతకు గురైంది. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఈదుల ముష్టూరు బీసీ కాలనీకి చెందిన చెడిపోతుల పెద్దన్న భార్య కుళ్లాయమ్మ ఆదివారం వ్యవసాయ పనుల అనంతరం ఇంటికి వచ్చింది. మంచం మీద నిద్రిస్తుండగా పాము కాటు వేసింది. కాలనీవాసులు వెంటనే ఆమెను ఆర్డీటీ ఆసుపత్రికి ఆసుపత్రికి తరలించారు. ఇక్కడ వైద్యులు పరీక్షించి ఆమెను ఐసీయూలో చేర్పి వైద్య సేవలు అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, నాయకులు బండి నాగభూషణ, ముసలప్ప, లింగమయ్య, వెంగన్న, నరసప్ప తదితరులు బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు. వైద్యులతో మాట్లాడి కుళ్లాయమ్మ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

ధర్మవరం డివిజన్

9912220727, 9912220726, 9010593486